LV Prasad Eye Institute
So that all may see

పత్రికా ప్రకటన

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైటథాన్ ఫ్లాగ్-ఆఫ్ చేయనున్న తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ అంజనీ కుమార్

- వైటథాన్ రెటినోబ్లాస్టోమా కంటి కాన్సర్ ఉన్న పిల్లలకొరకు అవగాహన పెంచడం మరియు నిధులు సేకరించడానికి ఎల్విపిఇఐ నిర్వహిస్తున్న ఒక లక్ష్య-సంబంధిత పరుగు
- రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) సాధారణంగా 3 ఏళ్ల వయస్సులోపలి పిల్లలను ప్రభావితం చేస్తుంది (90%)
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంటి కాన్సర్ కేసులలో 20 నుంచి 25% భారతదేశంలో ఉన్నాయి, మరియు ప్రపంచవ్యాప్తంగా 50% కేసులలో వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం మరియు చాలనంత చికిత్స కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు.
- కణితిని త్వరితంగా గుర్తించి, చికిత్స చేస్తే రెటినోబ్లాస్టోమాను నయం చేయవచ్చు; తద్వారా ప్రాణాన్ని, కంటిని, మరియు బిడ్డ చూపును రక్షించవచ్చు.

**హైదరాబాద్, మే 20, 2023:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైటథాన్ పరుగును మే 21వ తేదీన ఫ్లాగ్-ఆఫ్ చేయడానికి తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ అంజని కుమార్ ముఖ్య అతిథిగా వస్తున్నారు. ఈ పరుగు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించబడుతుంది. వైమానిక దళం మరియు సైన్యం సిబ్బందితో సహా 2000కు పైగా రన్నర్లు ఇందులో పాల్గొంటారు.

వైటథాన్ పిల్లలలో ప్రాణ మరియు దృష్టి హాని కలిగించే కంటి కాన్సర్ – రెటినోబ్లాస్టోమా త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకై అవగాహన కలిగించడానికి మరియు నిధుల సేకరణపై కేంద్రీకరించే ఎల్విపిఇఐ వార్షిక లక్ష్య-సంబంధిత కార్యక్రమం.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ క్యాన్సర్‌లో ఆక్యులర్ ఆంకాలజిస్ట్ మరియు విభాగాధిపతి డా స్వాతి కలికి** మాట్లాడుతూ "పిల్లలలో రెటినోబ్లాస్టోమా సాధారణ లక్షణాలు, ముఖ్యంగా అత్యంత ముఖ్యమైన తెల్లని ప్రతిబింబంపట్ల తల్లితండ్రులు, సంరక్షకులు, మరియు సమాజంలో అవగాహన కలిగించడం మరియు సకాలంలో వైద్య సంరక్షణ పొందడం కీలకం. కణితిని త్వరితంగా గుర్తించి, చికిత్స చేస్తే రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరును నయం చేయవచ్చు; తద్వారా ప్రాణాన్ని, కంటిని, మరియు బిడ్డ చూపును రక్షించవచ్చు. గత ఐదు సంవత్సరాలుగా వైటథాన్ సృష్టించిన ప్రభావంతో మేము సంతోషిస్తున్నాము మరియు ఈ గతి పెరుగుతుందని మేము విశ్వసిస్తున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ అంజని కుమార్ రావడం మాకు గౌరవకారణం. ఆయనకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము" అన్నారు.

“హృదయపూర్వక స్పందనకై పాల్గొంటున్న వారందరికీ, తమ ఉదార మద్దతుకై మా స్పాన్సర్లకు, మా స్వచ్ఛంద కార్యకర్తలకు మరియు ఈ కార్యక్రమ ప్రారంభంనుంచీ తమ నిరంతర మద్దతుకై హైదరాబాద్ రన్నర్స్ కు మా కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నాము” అని తన కృతజ్ఞతను ఆమె వ్యక్తీకరించారు.

"పాల్గొన్న వారందరికీ వారి హృదయపూర్వక స్పందనకు, వారి ఉదారమైన మద్దతుకు మా స్పాన్సర్‌లకు, మా వాలంటీర్లు మరియు హైదరాబాద్ రన్నర్స్ ప్రారంభమైనప్పటి నుండి ఈ చొరవకు నిరంతరం మద్దతు ఇస్తున్నందుకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము" అని ఆమె తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

2018లో ప్రారంభించిన **వైటథాన్** పిల్లలలో ప్రాణ మరియు దృష్టి హాని కలిగించే కంటి కాన్సర్ – రెటినోబ్లాస్టోమా త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకై అవగాహన కలిగించడానికి మరియు నిధుల సేకరణపై కేంద్రీకరించే ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వార్షిక లక్ష్య-సంబంధిత కార్యక్రమం. పిల్లల కళ్ళలో తెల్లని ప్రతిబింబం (తెల్లని కాంతి) రెటినోబ్లాస్టోమా అత్యంత సాధారణ లక్షణాలలో ఒకటి. ఈ పరుగుద్వారా, పిల్లల కంటిలో ఒక ‘తెల్లని ప్రతిబింబం’ ఉన్నట్లు గమనిస్తే, సత్వర వైద్య జోక్యం అవసరమైన కంటి కాన్సర్ లక్షణమని ప్రజలలో అవగాహన పెంచాలని ఎల్విపిఇఐ ఉద్దేశిస్తున్నది. రెటినోబ్లాస్టోమా చికిత్స ఖరీదైనది మరియు దీర్ఘకాలం కొనసాగుతుంది. ఈ పరుగుద్వారా సేకరించిన నిధులను రెటినోబ్లాస్టోమా ఉన్న పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత చికిత్స అందించడానికి వెచ్చిస్తారు. అదనంగా, నిధులు ఈ వ్యాధికి వినూత్న చికిత్సా ప్రత్యామ్నాయాలను రూపొందించే పరిశోధనకు సహాయపడతాయి. వైటథాన్ నుంచి సేకరించిన నిధులు రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరున్న 2000కు పైగా పిల్లల చికిత్సకు మద్దతునిచ్చాయి.

పరుగులో నాలుగు శ్రేణులు ఉన్నాయి: 10 కిమీ (టైమ్డ్ పరుగు), 5 కిమీ (టైమ్డ్ పరుగు), 5 కిమీ (సరదా పరుగు) మరియు 3 కిమీ (సరదా పరుగు)

**వైటథాన్ 2023కు లభించిన మద్దతు: డైమండ్ స్పాన్సర్:** జిటిఎన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు ఆల్కన్ లాబొరేటరీస్ (ఇండియా) ప్రై. లి,; **గోల్డ్ స్పాన్సర్స్:** టెక్ వేవ్ కన్సల్టింగ్ ఇండియా ప్రై. లి., నేషనల్ మినరల్ డెవెలప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) లి., గెబౌవర్ మెడిజిన్టెక్నిక్ జిఎంబిహెచ్ మరియు ఎస్సిలార్లక్సోటికా గ్రూప్; **సిల్వర్ స్పాన్సర్స్:** విజన్ ఆర్ఎక్స్ లాబ్ ప్రై. లి., బయోమెడిక్స్ ఆప్టోటెక్నిక్ & డివైజెస్ ప్రై లి. మరియు కార్ల్ జైస్ ఇండియా (బెంగళూర్) ప్రై లి.; **బ్రాంజ్ స్పాన్సర్స్:** ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, డెల్టా లెన్స్ ప్రై లి, క్యూర్ ఫౌండేషన్, అల్కెమ్ లాబొరేటరీస్ లిమిటెడ్ మరియు సెలోన్ లాబొరేటరీస్ ప్రై లి.; **సపోర్టర్:** అలంకార్ ట్రేడర్స్, ఏషియన్ సర్జికల్ కంపెనీ మరియు ఏషియన్ ఇంజినీరింగ్ కంపెనీ మరియు జివిఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీసెస్; **మెడికల్ పార్ట్నర్:** ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్; **వలంటీర్ పార్ట్నర్:** సింక్రోనీ ఫైనాన్షియల్ ప్రై లి.; **ప్రైజ్ పార్ట్నర్స్:** పార్క్ హయాత్ హైదరాబాద్ హోటల్ అండ్ రెసిడెన్సెస్, రాడిసన్ బ్లూ-బంజారాహిల్స్ మరియు తాజ్ దక్కన్.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన

కార్యనిర్వహణకై ఎల్వీపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్వీపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 275 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్వీపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.